ఓటేసేందుకు వెళ్లి వివాహిత అదృశ్యం

చందన(ఫైల్)

పెద్దఅంబర్‌పేట, మే 31: ఓటేసేందుకు సొంతూరుకు వెళ్లిన మహిళ అదృశ్యమైంది. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్ మండలం రాణిపేట్ గ్రామానికి చెందిన వడాల చందన భర్తతో కలిసి అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని జేఎన్ఎన్‌యూఆర్ ఎం కాలనీలో నివసిస్తున్నది. లేడీస్ కార్నర్ దుకాణం నడిపిస్తున్నది. రాణిపేట్‌కు ఓటేసేందుకు వెళ్తున్నానని చెప్పి మే 13న బయలుదేరి తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు, తెలిసిన వారి ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. చందన భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు రిమాండ్

చేవెళ్లటౌన్, మే 31 : గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఎస్ఐ వీరబ్రహ్మచారి వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన షహిర్ మీయా (38), నూర్ ఇస్లామ్ (31) చేవెళ్ల మీదుగా గంజాయిని తరలిస్తున్నారు. గురువారం ఉదయం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేశారు. వారి వద్ద గంజాయి ప్యాకెట్లు లభించాయి. వారిని వెంటనే అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

గంజాయి తరలిస్తుండగా పట్టుబడిన వ్యక్తులు

ఎమ్మెల్యే పరామర్శ

ఆమనగల్లు, మే 31 : ఆమనగల్లు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్ తల్లి పుష్పలత శుక్రవారం మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

యాచారం : మాల్‌లో ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

శంకర్‌పల్లిలో ఫర్టిలైజర్ దుకాణంలో విత్తనాలను పరిశీలిస్తున్న ఏవో సురేశ్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

కడ్తాల్ : మండల కేంద్రంలోని విత్తనాల షాపుని తనిఖీ చేస్తున్న సీఐ శివప్రసాద్, ఏవో శ్రీలత

- మండల వ్యవసాయ శాఖ అధికారులు
- జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీలు
- స్టాక్ వివరాల పరిశీలన

షాద్‌నగర్‌టౌన్ : రికార్డులను, విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్

షాబాద్, మే 31: నకిలీ విత్తనాలు అమ్మితే డీలర్లపై చర్యలు తప్పవని శంకర్‌పల్లి మండల వ్యవసాయాధికారి సురేశ్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో ఎస్ఐ సంతోష్‌తో కలిసి ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం దుకాణాల్లో సీడ్‌స్టాక్, రిజిస్టర్, గ్రౌండ్ స్టాక్, బిల్‌బుక్స్, స్టాక్‌బోర్డు తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఏ డీలరైనా విత్తనాలను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే, కృత్రిమ కొరత సృష్టించిన డీలర్లపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులున్నారు.

నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు

చేవెళ్లటౌన్ : నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కిష్టయ్య, చేవెళ్ల మండల వ్యవసాయ శాఖ అధికారిణి తులసి అన్నారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు లూజు విత్తనాలను కొనకూడదని సూచించారు. రైతులు విత్తనాలు విక్రయించే సమయంలో తప్పనిసరిగా వారికి బిల్లులను ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్, వ్యవసాయ అధికారులు, ఎస్ఐ పాల్గొన్నారు.

కడ్తాల్ : నకిలీ విత్తనాలను అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ శివప్రసాద్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ షాపుల్లోని విత్తనాలు, ఎరువుల నిల్వలను మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలతతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. ఈ-పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని, నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసగించే వారిని ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు. దుకాణాల ఎదుట ధరల పట్టికను, ఎరువుల నిల్వలు సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ వినోద్‌కుమార్, ఏఈవో అభినవ్, అధికారులు పాల్గొన్నారు.

స్టాక్ రిజిస్టర్ రోజువారీగా నమోదు చేయాలి

కొత్తూరు : ఎరువుల దుకాణ యజమానులు స్టాక్ రిజిస్టర్‌ను రోజువారీగా నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. మండల టాస్క్‌ఫోర్స్ టీం ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో గోపాల్ మాట్లాడుతూ.. విత్తనాలు కొన్న రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. ప్యాకెట్ పై ఉన్న ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని సూచించారు. విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో 500లపైగా ప్యాకెట్ల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతి రైతుకు విత్తనాలు సరఫరా చేయాలన్నారు. అదే విధంగా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు తమ ఆధార్ కార్డులు తీసుకొచ్చి ఈపీఓఎస్ మిషన్ ద్వారా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు నాయబ్ తహసీల్దార్ జంగయ్య, సీఐ నరసింహారావు, ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని విత్తన, ఎరువులు డీలర్ల దుకాణాలను షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌తో కలిసి తనిఖీ చేశారు. దుకాణాల్లోని రికార్డులు, పలు విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

యాచారం : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి సందీప్ హెచ్చరించారు. మండలంలోని మాల్, యాచారం, మల్కీజ్‌గూడ గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను పోలీసులు, రెవెన్యూ అధికారులతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకట నారాయణ, ఆర్ఐ రామకృష్ణ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: పత్తి విత్తనాల స్టాకు రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న చేవెళ్ల తహసీల్దార్ కిష్టయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారిణి తులసి

కొత్తూరులో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

పోల్కంపల్లి పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నంరూరల్, మే 31 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందు కోసం ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు రూ.లక్ష చొప్పున మంజూరు చేసింది. ఈ సందర్భంగా కొనసాగుతున్న పనులను శుక్రవారం ఎంపీపీ కృపేశ్ మండల పరిధిలోని పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సైన్స్ పరికరాలు, ఎల్ఈడీ టీవీలతో పాటు మూత్రశాలలు, మరుగుదొడ్ల వంటి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో క్రాంతికిరణ్, పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఎంఈవో వెంకట్‌రెడ్డి, నోడల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ చెక్కులు అందజేత

కడ్తాల్, మే 31 : మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన కావలి సాయిలు, కావలి గణేశ్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. వారికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించడంతో.. ఆ విషయాన్ని స్థానిక నాయకులు కడ్తాల్ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. జడ్పీటీసీ కృషితో కావలి సాయిలుకి రూ.1.60 లక్షలు, గణేశ్‌కు రూ.2.50 లక్షల సీఎంఆర్ఎఫ్(ఎల్‌వోసీ) చెక్కులు మంజూరయ్యాయి. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీలను జడ్పీటీసీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రియ, మాజీ ఎంపీపీ సువాలీపంతూనాయక్, నాయకులు రమేశ్ నాయక్, గోపాల్, సీతారామ్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

శ్రీరాములును సన్మానిస్తున్న ఏడీఈ శ్రీనివాసు, ఏఈ నరేందర్, విద్యుత్ శాఖ సిబ్బంది

కడ్తాల్, మే 31 : అంకితభావంతో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాసులు, ఏఈ నరేందర్ అన్నారు. మండల కేంద్రంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీరాములు శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులు ఆయనకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. విధి నిర్వహణలో శ్రీరాములు చేసిన సేవలను తోటి సిబ్బంది కొనియాడారు. అనంతరం ఆయనకు అధికారులు జ్ఞాపికను అందజేసి, పూలమాలలు, శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్, మండల సెక్షన్ కార్మికులు వెంకటయ్య, యాదగిరి, అశోక్, నరేశ్, నాగేశ్వర్ రావు, మహేశ్, దేవీలాల్, మహేందర్, రాజిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



సర్దార్‌నగర్‌లో వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

షాబాద్, మే 31: పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవంతి అన్నారు. శుక్రవారం కుమ్మరిగూడ, సర్దార్‌నగర్ గ్రామాల్లో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాడి పరిశ్రమను పోషించుకుని జీవనం సాగించే రైతులకు మంచి ఆదాయం ఉంటుందన్నారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి, వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సాగర్, కృష్ణమూర్తి, శ్రీకాంత్, రైతులు తదితరులున్నారు.

నేడు కరెంటు సరఫరాకు అంతరాయం

పెద్దఅంబర్‌పేట, మే 31: చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర నిర్వహణ పనుల్లో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కే చంద్రమౌళి తెలిపారు. హనుమాన్‌నగర్, సన్‌రైజ్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, వై జంక్షన్ పరిసర ప్రాంతాలు, శ్రీసాయినగర్, భూదాన్ కాలనీ, ఆర్జీకే, శ్రీరామ్‌నగర్ కాలనీ, వరసిద్ధి వినాయక్‌నగర్, హరిజనవాడ, రేణుకాసింగపూర్, ఇందుకూరి వెంచర్‌లలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్టు చెప్పారు. ఇష్టకామేశ్వరి నగర్, రత్నకాలనీ, ప్రజయ్‌గుల్మొహర్, జూబ్లీనగర్, కనకదుర్గానగర్, ఆర్ఎన్ఆర్ ఫేజ్-1, పల్లవి ఇంజినీరింగ్ కాలేజీ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నంలోని పలు కాలనీల్లో విద్యుత్‌తీగల వెంబడి ఉన్న చెట్లకొమ్మలను నరికే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఏఈ శ్రీనివాస్‌రావు తెలిపారు. మున్సిపాలిటీలోని మంచాల రోడ్డు, మహంకాళినగర్, గాంధీనగర్, సాయినగర్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ వసతిగృహం, శివాలయం వీధి, జంగాల బస్తీ, బీరప్ప టెంపుల్, బ్రిలియంట్ స్కూల్, పోచమ్మ టెంపుల్, పాత బస్టాండ్, గోకుల్‌నగర్ కాలనీల్లో సరఫరా నిలిపివేస్తున్నందున గృహ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

షాద్‌నగర్‌టౌన్ : ఫరూఖ్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ పట్టణ ఏఈ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫరూఖ్‌నగర్, ఇస్లాంపుర కాలనీ, అడ్వకేట్‌కాలనీ, సీఎస్‌కే, గోల్డెన్‌పార్క్, ప్రభుత్వ దవాఖాన, యాదవ్‌కాలనీ, ఎస్సీకాలనీ, ప్యారడైస్ కాలనీ, మిలీనియంటౌన్‌షిప్, నాగులపల్లి, లింగారెడ్డిగూడ గ్రామాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

మొయినాబాద్ : చెట్ల కొమ్మల తొలగింపు కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈలు హము, రాజేశ్‌బాబులు వేర్వేరు ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. శ్రీనిధి ఫీడర్-1, శ్రీనిధి ఫీడర్-2 , వెంకటాపూర్ ఫీడర్ కింద వచ్చే గ్రామాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు , నాగిరెడ్డిగూడ, అమ్డాపూర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. మేడిపల్లి, రెడ్డిపల్లి ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, వీరన్నపేట ఫీడర్ కింద గ్రామలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

బాలికను గర్భవతి చేసిన యువకుడి రిమాండ్

చేవెళ్లటౌన్, మే 31 : పదోతరగతి చదువుతున్న బాలికను(17) ఓ యువకుడు గర్భవతిని చేసిన సంఘటన చేవెళ్లలో జరిగింది. సీఐ లక్ష్మారెడ్డి వివరాల ప్రకారం.. చేవెళ్ల గ్రామానికి చెందిన సుదర్శన్ అనే వ్యక్తి పదో తరగతి చదువున్న బాలికకు మాయమాటలు చెప్పి తన కారులో ఎక్కించుకున్నాడు. చేవెళ్ల పరిధిలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారం చేశాడు. ఈ విషయాన్ని ఎవరికి చెప్పకూడదని ఆమెను బెదిరించాడు. కొద్ది రోజులకు బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం పోలీసులకు తెలియడంతో అతడి పై రేప్ కేసు, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. సుదర్శన్‌కు వివాహమై ఓ కుమారుడు కూడా ఉన్నాడు. బాలికను ఎక్కించుకున్న కారును స్వాధీనం చేసుకుని నిందితుడు సుదర్శన్ అరెస్టు చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

కోట్ల విలువ చేసే వెంచర్ కబ్జాకు యత్నం

- జేసీబీలు, డోజర్లతో ప్లాట్లు, రోడ్లు ధ్వంసం
- రెండు జేసీబీలు, డోజర్లు సీజ్
- పలువురిపై కేసు నమోదు

పోలీసులు సీజ్ చేసిన జేసీబీలు, డోజర్లు

నందిగామ, మే 31 : కొందరు వ్యక్తులు కోట్ల రూపాయలు విలువ చేసే వెంచర్‌ను కబ్జా చేసేందుకు జేసీబీలు, డోజర్లతో ప్లాట్లను, ప్రీకాస్ట్, రోడ్లను, డ్రైనేజీ, చెట్లని ధ్వంసం చేశారు. ఈ ఘటన రంగాపూర్ శివారులో శుక్రవారం వెలుగు చూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. రంగాపూర్ శివారులోని 320, 322, 324, 331 సర్వే నంబర్లలో గ్రీన్ హోమ్ ఫామ్స్ అండ్ రిసార్ట్స్ హైదరాబాద్ సంస్థ వారు మెట్రోసిటీ పేరుతో 2006 సంవత్సరంలో వెంచర్‌ను ఏర్పాటు చేసి ప్లాట్లను అమ్మేశారు. వెంచర్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు గురువారం ఉదయం వెంచర్‌లోకి వెళ్లి చూడగా.. రంగాపూర్ గ్రామానికి చెందిన వనంపల్లి హనుమంత్ రావు, తోట చెన్నకేశవులు, హాజీపల్లికి చెందిన సుదర్శన్, చలివేంద్రిగూడ విజయ్, మరి కొంత మందితో జేసీబీలు, డోజర్లతో వెంచర్‌లోని ప్లాట్లు, రోడ్లు, డ్రైనేజీని, షెటర్లను ధ్వంసం చేసి తీవ్ర నష్టం చేశారు. వెంచర్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వెంచర్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.ప్రసాద్ తెలిపారు.

అధికారుల సూచనలు పాటించాలి

ఆమనగల్లు, మే 31 : రైతులు పంటల సాగులో అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మేడిగడ్డతండా, గౌరారం గ్రామాల్లోని రైతులకు, వానకాలం పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్యాకెట్‌పై విత్తనాల తయారైన తేదీని పరిశీలించి కొనుగోలు చేయాల సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు రాణి, సాయిరాం, రైతులు శంకర్, కృష్ణ, పరమేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : తల్లారం గ్రామంలో నకిలీ విత్తనాలు, విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ విస్తరణాధికారి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.

ధూమపానం.. అనారోగ్యానికి కారణం

షాద్‌నగర్‌టౌన్ : ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ జగదీశ్వర్

షాద్‌నగర్‌టౌన్, మే 31: పొగాకు ఆరోగ్యానికి హానికరమని ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా శుక్రవారం హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పట్టణంలోని ఇంద్రానగర్‌కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధూమపానంతో ఎంతో మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ధూమపానం నోరు, గొంతు, కడుపు, ఊపిరితిత్తులు, మూత్ర వ్యవస్థలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ధూమపానానికి బానిసలవుతున్నారని, దీంతో ఎంతో మంది వివిధ రకాల అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. ధూమపానంతో కలిగే ఆరోగ్య సమస్యలు, నష్టాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం పొగాకుతో కలిగే నష్టాలను ప్రతి ఒక్కరికీ వివరిస్తామని వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు కార్తిక్, సంధ్య, ప్రవీణ, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీరామ, చంద్రకళ, గౌస్, రవి కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఆమనగల్లు : పొగాకు వాడకంతో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని, ధూమపానానికి దూరంగా ఉండాలని మండల వైద్యాధికారులు పరీక్షిత్ నరేంద్ర, మంజుల, జైశ్రీ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు తిరుపతిరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరి, వేణు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యజమాని ప్రమేయం లేకుండానే మరో వ్యక్తికి వాహనం బదిలీ

- అధికారులను ఆశ్రయించిన బాధితుడు
- విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్న అధికారులు

తుర్కయాంజాల్, మే 31 : వాహన యజమానికి తెలియకుండానే వాహనం మరో వ్యక్తి పేరుపై మారింది. ఇది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధి సూరజ్‌నగర్ కాలనీలో నివాసం ఉండే లింగంపల్లి జగన్ తన ఇన్నోవాక్రిస్ట వాహనాన్ని(టీఎస్ 07 జేహెచ్ 7101) తెలిసిన వ్యక్తికి ఇటీవల విక్రయించాడు. డబ్బు మొత్తం చెల్లించకపోవడంతో ఎన్‌వోసీ లెటర్, ఫారం 35ను తన వద్ద ఉంచుకొని వాహనాన్ని మాత్రం సదరు వ్యక్తికి జగన్ అప్పగించాడు. రోజులు గడుస్తున్నా సదరు వ్యక్తి మిగిలిన మొత్తం చెల్లించలేదు. అయినప్పటికీ వాహనాన్ని అతడి పేరు మీదకు మార్చుకోవాల్సిందిగా జగన్ కోరాడు. సదరు వ్యక్తి స్పందిచకపోవడంతో జగన్‌కు అనుమానం వచ్చింది. వెంటనే ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోగా.. తన వాహనం తనకు నగదు చెల్లించాల్సిన వ్యక్తి పేరు మీదకు ట్రాన్స్‌ఫర్ అయ్యిందని గమనించి వెంటనే ఇబ్రహీంపట్నం ఆర్టీవో అధికారులను సంప్రదించాడు. వారు వెంటనే స్పందిచి దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు జగన్ తెలిపారు. ఈ విషయమై ఆర్టీవో సుభాష్ చంద్రరెడ్డి స్పందిస్తూ.. వాహన మార్పిడి విషయంలో పూర్తి విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే సదరు వాహనానికి సంబంధించిన ఫైల్‌ను పరిశీలించామని, ఇద్దరి వద్ద ఉన్న ఎన్‌వోసీలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆవులను తరలిస్తే క్రిమినల్ కేసులు

- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

మాట్లాడుతున్న ఏసీపీ కేపీవీ రాజు

యాచారం, మే 31: బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులను అక్రమంగా రవాణా చేస్తే క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. మండలంలోని మాల్ మార్కెట్‌లో గల జిల్లా బార్డర్ చెక్‌పోస్టును శుక్రవారం ఆయన పరిశీలించారు. మాల్ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేయాలని పోలీసులకు సూచించారు. ఆవులను తరలిస్తే పట్టుకొని గోశాలకు తరలించనున్నట్లు తెలిపారు. 14 సంవత్సరాలు పైబడిన ఎద్దులను మాత్రమే తరలించాలని, వాటికి అన్ని రకాల అనుమతి ఉండాలని సూచించారు. నంబర్ ప్లేటు లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

ఇబ్రహీంపట్నం, మే 31 : మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ గురునాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దచెరువుకట్టపై డ్రంక్‌అండ్‌డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు